REGD. No. HNL 18 ESTD. 1930 5-7-1991 శుక్రవారం రూ. 1-50 లు

# జమీన్‌రైతు

సంపుటి: 63 సంచిక 37 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

HEARTY CONGRATULATIONS TO
**Sri Putta Sesha Reddy**
On the eve of his Election
as Secretary, Nellore Bar Association
**Rtn D C. Hari Babu**

# ఎమ్మెల్యేలను నిరాశ పరిస్తే ప్రమాదమే!

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో జాప్యం జరుగుతుండటంతో మంత్రి పదవులాశిస్తున్న ఎమ్మెల్యేలు నీరసపడిపోతున్నారు. దీన్ని అదనుగా తీసుకొని అసమ్మతి నాయకులు కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి పదవిపై కన్నేసివున్న డాక్టర్ వై. యస్. రాజశేఖర్ రెడ్డి, నాదెండ్ల భాస్కరరావు, డాక్టర్ చెన్నారెడ్డి వర్గీయులు ఎమ్మెల్యేలను తమవైపుకు తిప్పుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. అయితే ముఖ్యమంత్రిని మార్చే విషయంలో ఎమ్మెల్యేల నుంచి ప్రతిస్పందన రావడంలేదు. డాక్టర్ చెన్నారెడ్డి తీసుకున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలవల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ దిగజారినందునే ఆయనను మార్చాల్సివచ్చింది. కాని ఇప్పుడటువంటి పరిస్థితి లేనేలేదు. పైగా చెన్నారెడ్డి ప్రభుత్వం చేసిన అవకతవకలను జనార్దనరెడ్డి ప్రభుత్వం సరిచేసి ప్రజాభిమానాన్ని పొందుతోంది. చెన్నారెడ్డి అంటే ప్రజల్లో ఏవగించుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు జనార్దనరెడ్డి ప్రభుత్వం ప్రజాభిమానాన్ని చూరగొంటోంది. అందువల్లే ముఖ్యమంత్రిని మార్చాలని ఎవరైనా అసమ్మతి నాయకుడంటే ఎమ్మెల్యేలు ముఖం చాటేస్తున్నారు. అయితే మంత్రివర్గ విస్తరణలో జాప్యం చేస్తూ, 20కి పైగా కీలక శాఖల్ని తనవద్దే ఉంచుకున్నందుకు ముఖ్యమంత్రిపై ఎమ్మెల్యేలు కోపగించుకుంటున్నారు. చెన్నారెడ్డి దిగిపోయాక తన వర్గీయులకు వేసిన కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు మినహా జనార్దనరెడ్డి ఇంతవరకు కనీసం తన వర్గీయుడికి ఒక్కడికి ఒక్క ఛైర్మన్ పదవికూడా ఇవ్వలేదు. చెన్నారెడ్డికి వ్యతిరేకంగా నడుంకట్టి పోరాడిన ఎమ్మెల్యేలు ఈ విషయంలో మండిపడుతున్నారు. "చెన్నా ఉన్నప్పుడు, దిగిపోయినప్పుడు కూడా ఆయన వర్గీయులు 'హ్యాపీ'గా ఉన్నారు, వాళ్ళంతా లైటున్న కార్లలో తిరుగుతున్నారు. కానీ జనార్దనరెడ్డిని నమ్ముకున్న మేం అప్పుడూ, ఇప్పుడూ కూడా ఆటోల్లో తిరగాల్సివస్తోంది." అని ఒక ఎమ్మెల్యే వాపోయాడు. ప్రజల్లో వ్యతిరేకత లేనంత మాత్రాన ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలను ఇలా నిరాశపరచడం తగదని మరో శాసనసభ్యుడు అన్నారు. ముఖ్యమంత్రికి ఎన్ని టికెట్లిచ్చినా వాటిపై పని జరగడంలేదని, ముఖ్యమంత్రి కార్యదర్శి ఎమ్మెల్యేలను లక్ష్యపెట్టడంలేదని మరో ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల్లోనున్న ఈ రకమైన అసంతృప్తిని రాజకీయంగా వాడుకోవాలని డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి, డాక్టర్ చెన్నారెడ్డి, నాదెండ్ల భాస్కరరావు తమమద్దతుదార్లను కూడగడుతున్నారు. కడప పార్లమెంటు ఎన్నిక వాయిదావేయడంలో ముఖ్యమంత్రి ప్రమేయం ఉందని తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు ముఖ్యమంత్రి ఎన్నిక వాయిదావేయించారని రాజశేఖరరెడ్డి మండిపడుతున్నారు. ముఖ్యమంత్రిని మార్చి దెబ్బకుదెబ్బతీయాలన్న దోరణితో రాజశేఖర్ రెడ్డి తనమద్దతుదార్లనుకూడగడుతున్నారు. అలాగే తనను ముఖ్యమంత్రి

—కొరవ 6 పేజీలో

> జనార్దనరెడ్డిని నమ్ముకున్న శాసనసభ్యులకు అప్పుడు, ఇప్పుడు ఆటోప్రయాణమే గతి-
> చెన్నా అనుచరులు మాత్రం ఎప్పుడూహ్యాపీగానే వుంటున్నారు!

## చెన్నా భారతంలో శిఖండి నాదెండ్ల

మహాభారతంలో అర్జునుడు 'శిఖండి'ని అడ్డంపెట్టుకొని భీష్మాచార్యుడ్ని వధించినట్లు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నాదెండ్ల భాస్కరరావును పావుగా ఉపయోగించి నేదురుమల్లి ప్రభుత్వానికి ఎసరుపెట్టే ప్రయత్నంలో వున్నారు. నేదురుమల్లికి వ్యతిరేకంగా 'సెగ' పెట్టడం ఎట్లా అని మధనపడుతున్న చెన్నారెడ్డికి నాదెండ్ల వెదకబోయిన తీగలా కాలికి తగిలాడు. పుట్టినరోజు మిషతో 'విందు' ఇస్తానని నాదెండ్ల పిలిచిందే తడవుగా దాన్ని రాజకీయంగా మలుపుతిప్పాడు చెన్నారెడ్డి. ముఖ్యమంత్రి జనార్దనరెడ్డిపై 'గుర్రు'గా వున్న తన వర్గీయులందర్నీ 'విధిగా' విందుకు హాజరుకావాలని చెప్పాడు. దాంతో... బీదు లారీకేశాడు. బుద్ధిగల విధేయులైన ఆ ఎమ్మెల్యేలంతా నాదెండ్ల హవహవ హారే అంటూ విందుకు వచ్చారు. తనకంటూ ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోయినా 'మర్రి' నీడలో తన ఇంటికి ఎమ్మెల్యేలు రావడంతో ఉబ్బితబ్బిబ్బయిన నాదెండ్ల నిలువెత్తు పూలమాలతో చెన్నాను సత్కరించారు; జ్యోతిష్యం పిచ్చివున్న చెన్నా కోసం హిందుగురాష్ట్ర నుంచి మాంత్రికుడ్ని రప్పించి చెన్నా చేయి చూపించాడు. ఒకప్పుడు చెన్నాకే 'చేయి' ఇచ్చిన నాదెండ్ల ఇప్పుడు చెన్నాచేయి పట్టుకొని పైకి ఎదగాలని అనుకుంటున్నట్లున్నారు.

—కొరవ 6 పేజీలో

> అసమ్మతికి తొలి అడుగు

## పిడతల కన్నుమూత



రాష్ట్ర శాసన సభ మాజీ స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి (74) 1 తేది ఉదయం హైదరాబాద్‌లో మరణించారు. మెదడులో రక్తనాళాలు చిట్లడంవల్ల ఆయన మృతి సంభవించింది. రంగారెడ్డిగారిది సుదీర్ఘ రాజకీయజీవితం. ప్రొవిజనల్ పార్లమెంట్

—కొరవ 6 పేజీలో


# అనన్య కోచింగ్ సెంటర్

జమీన్‌రైతు ఆఫీసుకు దగ్గర
తిప్పరాజువారివీధి, నెల్లూరు.

10వ తరగతికి
తెలుగు మరియు ఇంగ్లీషు
మీడియంలందు,
10వ తరగతి C.B.S.E.
Syilabus నందు ఉత్తమ శిక్షణ
Study Meterial ఇవ్వబడును

9, 8, 7, తరగతులకు
ఇంగ్లీషు మరియు తెలుగు
మీడియంలందు
క్లాసులు 1-7-'91 నుండి
ప్రారంభమైనవి.

# శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి నగర్

గొలగమూడి నెల్లూరు జిల్లా

నేను కాలముచెందిన తదుపరి ఈనేల (గొలగమూడి) కలియుగవైకుంఠం అగును. "అవధూతలు" అనిన వాక్యములు అవనిపై ఆదరమునొందు "వెంకయ్యస్వామి" సర్వసంగపరిత్యాగి, సద్ధర్మవర్తి, అభినవ సాయీ, కలియుగ అవధూత శ్రీ గొలగమూడి వెంకయ్యస్వామివారి పేరిట గొలగమూడి వారి సన్నిధిలో సువిశాలమైన "లేఅవుట్" వేయబడియున్నది. తిరుపతి వెంకన్న సన్నిధికి మేడ కాబోనున్న గొలగమూడిలో మీకొక సశాస్త్రీయమైన "ప్లాటు" ఉండుట సరియైన నిర్ణయమని మా భావన. యోగులు, భోగులు, వృద్ధులు, యువతులు, దైనందిన కలుషిత వాతావరణములో, ఉత్తమ సాన్నిధ్యము పొందుటకు, మానసికోల్లాసము పొందుటకు ఒక "ప్లాటు" అవసరమని భావిస్తారనుకుంటున్నాము.

వివరములకు :-

**వాస్తు రామచంద్ర**
సాధూరాంతి గృహమ్
గాంధీనగర్,
నెల్లూరు-2. ఫోన్ నం 28818

**వంకాయలపాటి మోహనరావు**
మోహన్ రైతుసెంటర
గాంధీబొమ్మ దగ్గర
నెల్లూరు-1. ఫోన్ నం. 28162

**గుమపాటి పరంధామరెడ్డి**
కోదండనగర్
RTC బస్టాండు వెనుక
నెల్లూరు. ఫోన్ నం. 28691

**మద్దాలి వెంకటరమణారెడ్డి**
శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి రియల్ ఎస్టేట్స్ రామలింగాపురం
నెల్లూరు-3 ఫోన్ నం 26723

# జిల్లావార్తలు

(9 వ పేజీ తరువాయి)

సమర్థవంతంగా సేవలు వర్ణించే వారి అధికార్లు.

## కొత్తపల్లూరు హిందీపండిట్ పదవీ విరమణ

కొత్తపల్లూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రేడ్‌వన్ హిందీ పండిట్‌గా ఉద్యోగించేసిన శ్రీ కె. బక్కయ్యగారు జూన్ ఆఖరైతోమ్మిదోతారీఖున పదవీ విరమణ చేశారు.

సహ కార ఉపాధ్యాయులూ విద్యార్థులూ సాదరంగా నిర్వహించిన వీడ్కోలు సభకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజరు శ్రీ పి రంగారావు అధ్యక్షత వహించారు. ఆయన శ్రీ బక్కయ్యను శాలువాతో సన్మానించారు. సహోపాధ్యాయుల బక్కయ్య సేవలను కొనియాడారు వి. వెంకట సుబ్బయ్య వందనసమర్పణ చేశారు.

## ఇనమడుగు రెడ్‌రోజ్

ఇనమడుగు గ్రామంలోని వెంకటేశ్వరా యువజన సంఘంతరఫున రెడ్‌రోజ్ యువజన సంఘానికి నూతన కార్యనిర్వాహకవర్గం ఏర్పడింది అధ్యక్షుడుగా శ్రీ కొండూరు రామప్రసాద్‌రెడ్డి ఉపాధ్యక్షుడుగా శ్రీ చింతగింజల శ్రీనివాసరావ్ కార్యదర్శిగా శ్రీ వాగిరెడ్డి సురేష్ కోశాధికారిగా శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ ఎన్నికైనారు.

## గూడూరు రోటరీక్లబ్ నూతన కార్యవర్గం

గూడూరు రోటరీక్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం స్థానిక ఉ. ఎం. ఆర్. కమ్యూనిటీహాలులో జూలై నెల రెండవతారీఖు రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మద్రాసు నార్త్ వెస్ట్ రోటరీ క్లబ్ మాజీగవర్నరు ప్రొఫెసర్ శ్రీ సి. ఎన్. గంగాధరన్ హాజరై కొత్త కార్యవర్గంచేత ప్రమాణస్వీకారం చేయించారు.

నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీ బండి వేణుగోపాలరెడ్డిని, కార్యదర్శి దినేష్‌కుమార్ బన్సాలీబాబును, కోశాధికారి శ్రీ పి. విజయభాస్కరరెడ్డిని క్లబ్ మాజీ అధ్యక్షులు శ్రీ టి. డి. రెడ్డి సభకు పరిచయంచేశారు.

## వెంకటగిరి పోలీసులకు ఎందుకింత అహంకారం?

వెంకటగిరిటౌన్‌లో 28 తేది మధ్యాహ్నం సూరిశెట్టి నరసింహారావు అనేనిండు తుడ్డి డ్రాయర్ మినహా తక్కిన గుడ్డలన్నీ ఊడదీసి, లాఠీలతో ఒళ్ళు కుళ్ళ కొడుతూ వీధుల్లో తిప్పారు పోలీసులు, ఎన్నికల సమయంలో జరిగిన ఒక ఘర్షణలో నరసింహారావు ఆ నిందితుడు. నేరారోపణపై అతన్ని పోలీసులు అరెస్టుచేసి లాకప్‌లో చిత్రహింసలు పెట్టారట. అయినా మాట వినలేదేమో, ఈ ఆటవిక చర్యకు తలపడ్డారు.

పోలీసులు ఎందుకింత అహంకార పూరితంగా, అమానుషంగా వ్యవహరిస్తారో అర్థమేకాదు నిందితుడినుంచి నిజాలు రాబట్టడానికి కొంత కఠినంగా వ్యవహరించడం అవసరమేకాని, ఆ సాకుతో ఆటవిక చర్యలకు తలపడడం వారి లెక్కలేనితనాన్ని సూచిస్తుంది. జాతీయస్థాయి వేసి నంతమాత్రాన్నే తాము మానవాతీతులమన్న భ్రమతో, పొగరుతో ఇంతటి విశృంఖలత్వానికి తలపడే పోలీసు అధికారులను గట్టిగా మందలించాలి తీవ్రమైన చర్యలతో సంస్కరించాలి.

## అమాయకంగా ప్రాణాలు పోగొట్టుకున్న మహిళ

మైపాడు సమీపంలోని గంగపట్నం మజరా వరేణ్యనగర్‌కు చెందిన గొల్లపోలు రమణమ్మ (80) అనే యువతి అమాయకత్వంతో ప్రాణాలు పోగొట్టుకున్నది. ఆమెకు కలరా సోకడంతో, మైపాడు హెల్త్‌సెంటర్‌కు తీసుకవెళ్ళారట. వారు ప్రాథమిక చికిత్సచేసి, నెల్లూరు పెద్దాస్పత్రికి పొమ్మని సలహా ఇచ్చారు. కాని అమాయకత్వం, అజ్ఞానం కలగలిసిన ఆ నిరుపేద కుటుంబీకులు తర్వాత పోవచ్చునే ఉద్దేశ్యంతో ఇంటికి తిరిగి వచ్చారట. ఆ రాత్రికే ఆమె చనిపోయింది. నెల్లూరుకు వచ్చివుంటే ఆమె బ్రతికివుండేది.

ఇటువంటి అమాయకులలో లోకజ్ఞానం ఎప్పుడు కల్గుతుందో పాపం!

## కావలి మునిసిపాలిటీ

(9 వ పేజీ తరువాయి)

మారింది. ప్రజలు ఎంతగోలపెట్టినా ఫలితం వుండటంలేదు మునిసిపల్ పరిపాలనను ఎంత అధ్వాన్నంగా, ఎంత అధ్వాన్నంగా, ఎంతముందుచూపితనంగా, ఎంత కంపు కంపుగా తయారుచేయవచ్చో ప్రయోగం చేసిచూస్తున్నారా అధికారులు, చేర్మెనూ కలిసి- అనిపిస్తున్నది. కౌన్సిల్ సమావేశాలతీరు చూసినవారికెవరికైనా ఈ అభిప్రాయం ఎంత సరైనదో చెప్పకనే అర్థమౌతుంది. కౌన్సిలర్లు తమ నోటీసుల తీర్చుకోవడానికి, ఒకర్ని ఒకరు తిట్టుకోవడానికితప్ప కౌన్సిల్ సమావేశాలు ఇంకెందుకూ పనికిరావడంలేదు. చేర్మెన్ గారికి వీరిని అదుపుచేయడం చేతకాదు. పిల్లు అరుస్తూ, కేకలు పెడుతూ పోట్లాడుకుంటూవుంటే ఆయన కుర్చీ లో కూర్చుని చూస్తూవుంటాడు. ఉత్తమమైన ప్రాక్టీసు పోగొట్టుకోవడంతప్ప, చేర్మెన్‌గా డాక్టరుగారు సాధిస్తున్నదేమీ లేదు. ఆసమయంలో క్లినిక్‌లో కూర్చుంటే పదిమంది రోగులైనా నయమౌతాయి ★

## పచ్చబొట్టు పిచ్చోడు



రాజీవ్‌గాంధీపై పిచ్చిప్రేమతో ఒళ్ళంతా ఆయనపేరు పచ్చబొట్టు పొడిపించుకొని అనం : వేకానందరెడ్డి ఎదుట ప్రదర్శిస్తున్న మూలపేట యువకుడు సుబ్బరామ్; ముందు ఛాతీపై కొంత సందు మిగిలితే అక్కడ జనార్దనరెడ్డి, రాజ్యలక్ష్మిగార్ల పేర్లు పొడిపించుకున్నాడట ఈ పిచ్చోడు.

## జనవాణి

(8 వ పేజీ తరువాయి)

నాటిక పోటీలు నిర్వహించి ప్రోత్సాహక కళాకారులకు మంచి ప్రోత్సాహమిచ్చారు. ఆయన మరణం ప్రోత్సాహక కళాకారులకు తీరనిలోటు.

మద్రాసు —రూపశిల్పి కుమార్


అన్నిరకాల మందులు, వెటరినరి, కాస్మోటిక్స్, సరసమైన ధరలకు లభించును.
విచ్చేయండి !

**వివేకా మెడికల్స్**

పొగతోట సెంటర్
ట్రంకురోడ్డు-నెల్లూరు
ఫోన్ : 27691 రెసి: 24361



NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS

# NCS రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

మాగుంటలేఔట్ / గాంధీనగర్ (ముత్తుకూరు రోడ్డు), నెల్లూరు-3 ☎ 23538, 26648

(గత 8 సంవత్సరములుగా తల్లిదండ్రుల విశ్వాసము చూరగొన్న నెల్లూరు సెంట్రల్ స్కూల్ మేనేజ్‌మెంటువారిచే నిర్వహించబడు సంస్థ)

ఎ. పి. స్టేట్ సిలబస్‌తో ఇంటర్ సైన్సెస్ (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం) మాత్రమే
అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఇంటర్ యం.పి.సి. మరియు బై.పి.సి. బోధన, ఎంసెట్ శిక్షణ ఇవ్వబడును.

నెల్లూరు పట్టణములో నివసించు విద్యార్థులకు సెమి-రెసిడెన్షియల్ (డే స్కాలర్లకు ప్రవేశము)
వసతి కలదు. బస్సు సౌకర్యము బాలికలకు మాత్రమే. బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదు.

1991-92 సం॥ జూనియర్ ఇంటర్‌నందు చేరగోరు
విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

## తరగతులు ప్రారంభమైనవి

పూర్తి వివరములకొరకు పై అడ్రసులోకాని లేక NCS ఆఫీసు, గాంధీనగర్.
(కో-ఆపరేటివ్ బ్యాంకు వెనుక), నెల్లూరు-1లోకాని సంప్రదించండి.

**K. S. RAO**
CORRESPONDENT


Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore